క్లుప్తంగా

అటెండర్ కుటుంబానికి చేయూత

పెద్దపల్లిరూరల్: ఆడిట్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న వాజిద్ అనారోగ్యంతో మరణించగా.. అన్ని జిల్లాల్లోని ఆడిట్ కార్యాలయాల ఉద్యోగులు తలా కొంత పోగేసి సమకూర్చిన రూ.2.50లక్షలను వాజిద్ కుటుంబానికి రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా అందించామని జిల్లా ఆడిట్ అధికారి రవిబాబు తెలిపారు. ఆడిట్ అధికారులు ద్రాక్షమణి, ఇందిర, వెంకటేశ్, రమేశ్, రవిప్రసాద్, వెంకటరమణ ఉన్నారు.

పచ్చదనం పరిరక్షణ చర్యలు చేపట్టాలి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గ్రామంలో సంపద వనం, వన నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయాలను సోమవారం ఎంపీడీవో ఎంఏ అలీం సందర్శించారు. వన నర్సరీలో మొక్కల పెంపకం ప్రక్రియను పరిశీలించి ఉపాధి కూలీలకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఎన్‌రోల్‌మెంట్‌ను పరిశీలించి వేతనాల లభ్యత విషయమై మాట్లాడారు. ప్రతీ మంగళవారం వన నర్సరీ, సంపద వనం, కమ్యూనిటీ వాటికి నీరందించి పరిరక్షించాలని కార్యదర్శిని ఆదేశించారు. ప్రతీ శుక్రవారం పచ్చదనం పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌లో జాతీయ ఉపాధిహామీ పథకంలో మంజూరైన రూ.4లక్షల సీసీ రోడ్డు పనులను సోమవారం ఎంపీటీసీ దొడ్డ గీతరాణి ప్రారంభించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు వజీద్ పాషా, లక్కం ప్రభాకర్, నాంసాని సదయ్య, మూగ రవి, భైరి రవి పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వృద్ధురాలి అప్పగింత

ధర్మారం: నందిమేడారం గ్రామంలో మతిస్థిమితం లేని వృద్ధురాలు తిరుగుతుందనే సమాచారం మేరకు ధర్మారం ఏఎస్‌ఐ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకొని సమాచారం సేకరించారు. కొత్తూరు గ్రామానికి చెందిన నేరువట్ల భీమవ్వ(70)గా గుర్తించారు. నందిమేడారం గ్రామం నుంచి భీమవ్వను పోలీస్ స్టేషన్‌కు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. స్టేషన్‌కు వచ్చిన భీమవ్వ కుమారుడు నరేశ్‌కు వృద్ధురాలిని అప్పగించినట్లు ఏఎస్‌ఐ తెలిపారు. ఇంట్లో నుంచి బయటకొచ్చి ఎటుపోతుందో తెలియటం లేదని కుమారుడు నరేశ్ తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.33కోట్లు

మంథని: మంథని నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.33కోట్ల నిధులు తీసుకొచ్చారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, ఎంపీపీ కొండ శంకర్ తెలిపారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పరిషత్ వైస్ చైర్మన్ కొమ్మిడి స్వరూప్‌రెడ్డి, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, పోలు శివ, బూడిద శంకర్, కుడుదుల వెంకన్న, జనగామ నరసింహారావు తదితరులున్నారు. మంథని మండలానికి సుమారు రూ.8కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఎస్సైకి ఆత్మీయ సన్మానం

జూలపల్లి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై శ్రీధర్‌కు మాజీ సర్పంచ్ నర్సింహయాదవ్ సోమవారం శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వడ్కాపూర్ ముదిరాజ్ సంఘం నాయకుడు జెట్టి సతీష్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ శాలువాతో ఎస్సైని సన్మానించారు. నాయకులు బండి స్వామి, కొమురయ్య, ఈర్ల స్వామి, కొరెపు సంపత్, ఘట్టయ్య, తదితరులున్నారు.

అప్పన్నపేట వాసికి డాక్టరేట్

పెద్దపల్లిరూరల్: అప్పన్నపేట గ్రామానికి చెందిన తోట రమేశ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. యాన్ ఇంటిగ్రేటెడ్ క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేం వర్క్ విత్ హైబ్రిడ్ అట్రిబ్యూట్ బేస్డ్ ఎన్క్రిప్షన్ అండ్ మల్టీ లేయర్ ఎన్క్రిప్షన్ అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. పాఠశాల స్థాయి నుంచే చురుకైన నవాడిగా గుర్తింపు పొందిన రమేశ్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించాడు. ప్రోత్సాహన్నందించిన గైడ్ ప్రొఫెసర్ నరసింహన్‌కు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

చెరువును ఎస్‌ఆర్‌ఎస్‌పీ నీటితో నింపాలి

జూలపల్లి: పెద్దాపూర్ పెద్ద చెరువును శ్రీరాంసాగర్ నీటితో నింపి రైతులను ఆదుకోవాలని బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెన్ల లక్ష్మణ్ అన్నారు. పెద్దాపూర్‌లో రైతులతో కలిసి మాట్లాడుతూ.. చెరువు కింద ఉన్న ఆయకట్టుతోపాటు హుస్సేన్ మియా వాగుపై ఆధారపడి సాగు చేస్తున్న వందల ఎకరాలకు సాగు నీటిని అందించే చెరువు ఎండిపోయే దశకు చేరుకుందని, దీంతో నాలుగు మండలాల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశముందని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టి సారించి ఆదుకోవాలని కోరారు.

శివాజీ ఆశయాలే కొనసాగించాలి


పెద్దబొంకూర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు


ఆరెపల్లెలో పూలమాల వేస్తున్న నాయకులు


ఓదెల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల: శివాజీ ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు కోరారు. సోమవారం రూపునారాయణపేట గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో ఆరెకుల సంక్షేమ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

శివాజీ ఆశయ సాధనకు కృషి

సుల్తానాబాద్: ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు కోరారు. సోమవారం మండల కేంద్రంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవన్న, ప్రధాన కార్యదర్శులు గజభింకర్ పవన్, గుడ్ల వెంకటేష్, సీనియర్ నాయకులు ఏగోలపు సదయ్యగౌడ్, దాసరి వెంకటేష్, బీజేవైఎం జిల్లా కన్వీనర్ బుర్ర సతీష్‌గౌడ్, కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వీరమాత జిజియాబాయి

కాల్వశ్రీరాంపూర్: శివాజీ తల్లి జిజియాబాయి కుమారుడికి ఉగ్గుపాలతో దేశభక్తిని, వీరత్వాన్ని, యుద్ధ విద్యలను బోధించి దేశభక్తిని చాటుకున్న వీరమాత అని, ప్రతి తల్లి జిజియాబాయిలా తన పిల్లలకు దేశభక్తిని బోధించాలని ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రావి సదానందం, తాజా మాజీ సర్పంచ్ దేవేందర్‌రావు అన్నారు. ఆరెపల్లె, తారు గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు అశోక్, రాజేశ్వర్‌రావు, మాధవరావు, సురేందర్, వీరన్న, మొగిలి, సమ్మారావు, సీను, చందర్, సాంబారావు, మహేందర్, ఐలయ్య, మోహన్‌రావు, సంపత్‌రావు పాల్గొన్నారు.

శోభాయాత్ర

కాల్వశ్రీరాంపూర్‌లో ఛత్రపతి యువసేన నేతృత్వంలో శోభాయాత్ర నిర్వహించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దబొంకూర్‌లో..

పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. నాయకుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు కృష్ణమాచారి, నాగరాజు, తిరుపతి, నరేశ్, పవన్, శ్రీకాంత్, సతీష్, వెంకటేశ్, అక్షయ్, సాయికుమార్, శ్రావణ్, రవి, దీపక్, నవీన్, మహేశ్, అజయ్, గణేశ్ తదితరులున్నారు.

శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

జూలపల్లి: దేశభక్తిలో ఎదురులేని ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల సర్పంచుల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల వద్ద విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. పెద్దాపూర్‌లో బస్టాండ్ వద్ద శివాజీ విగ్రహానికి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేశ్, తీగెల అశోక్, ఆంజనేయులు, యువకులున్నారు.

పాలకుర్తి: బసంత్‌నగర్‌లో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. రాంనగర్, కృష్ణానగర్, వర్కర్స్‌కాలనీ మీదుగా జై టైపు క్వార్టర్ల వరకు ర్యాలీ కొనసాగింది. శ్రీరామోజు ప్రసాద్, పాత దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


జూలపల్లిలో శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


సుల్తానాబాద్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు


బసంత్‌నగర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రభుత్వ విప్‌కు ఫోన్‌లో సీఎం పరామర్శ


చికిత్స పొందుతున్న లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: కారు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నుంచి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం రాత్రి ధర్మపురి క్యాంపు కార్యాలయానికి బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున ఎండపల్లి మండలం అంబారీపేట బస్టాండ్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించపోయిన కారు డ్రైవర్ అదుపు తప్పటంతో కారు బోల్తా పడింది. లక్ష్మణ్‌కుమార్‌తోపాటు గన్‌మెన్, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. తనకు ఎలాంటి అపాయం లేదని, పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందొద్దని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ కోరారు.

భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి


ఓసీపీ-2లో పర్యటించిన ఆపరేషన్స్ డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్

రామగిరి: నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు భద్రత పాటించాలని ఆపరేషన్స్ డైరెక్టర్, డైరెక్టర్‌పా ఎన్వీకే శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2 గనిని సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓసీపీ-2 హైవాల్ ఏరియా నుంచి 3వ సీమ్ ఏపీఏకు నడిపే పీఈ-2, 3 పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు, ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు, ప్రాజెక్టు అధికారి కె.నాగేశ్వర్‌రావు, ఏరియా సేఫ్టీ అధికారి సీహెచ్ వెంకటరమణ, ఓసీపీ-2 ఇన్‌చార్జి పీవో జీ.రఘుపతి, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.నాగరాజు, ఎస్‌వోఎం కె.జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన గాంధీ స్మారక వేడుకలు


గాంధీజీ సాహిత్య ప్రతులు అందజేస్తున్న స్మారక ప్రతినిధులు

రామగుండం: మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని జనవరి 30 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామగ్రామాన గాంధీ స్మారక వేడుకలను తెలంగాణ గాంధీ స్మారక నిధి, నేషనల్ యూత్ ప్రాజెక్టు, సంకల్ప సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. సోమవారం పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో మాట్లాడారు. ఓర్పు, నేర్పు, శాంతి, సత్యం, అహింసా విధానాలను నేర్చుకొని అవలంబిస్తే సమాజంలో ఒక గొప్ప వ్యక్తిగా రాణించగలుగుతారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు గాంధీజీ సాహిత్యాన్ని అందజేశారు. ఉపాధ్యాయులు ప్రతాపచారి, జగదీశ్వర్, అయేషా అమీనా, లక్ష్మినారాయణ, రమేశ్, మనోహర్, కిరణ్, కృష్ణ, రాజమల్లు, సాయికృష్ణ, అంతయ్య, అనిత, శ్రీనివాస్, ఫాతిమా, సీఆర్పీలు గౌస్, శ్రీలత తదితరులున్నారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా


గోదావరిఖని: సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రజాపాలన ప్రారంభించారు. ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యాలయంలో ప్రజలకు సేవ చేసేందుకు అందుబాటులో ఉంటానన్నారు.

కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్) ఆవరణలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శంకుస్థాపన చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీఎస్ఎంఎస్ఐడీసీ) ఈఈ రవీందర్, డీఈ రాజారెడ్డి, ఏఈ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో సోమవారం నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంఈవో ఆరెపల్లి రాజయ్య అభినందించారు. పెగడపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.రశ్మిత ప్రథమ, పందిల్ల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.శివప్రసాద్ ద్వితీయ స్థానం సాధించారు. వీరిని ఎంఈవో రాజయ్య, హెచ్ఎం సునీత, ఎంఎన్‌వో మహేశ్, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ముత్తారం: జెడ్పీ పాఠశాలలో సోమవారం సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. మొదటి స్థానంలో జి.తినేత్ర పోతారం జెడ్పీ పాఠశాల, ద్వితీయ స్థానంలో పి.హర్షిణి కేజీబీవీ, ముత్తారం విద్యార్థులు నిలిచారు. వీరికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఎంఎన్‌వో ఓదెలు, ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు గసిగంటి దేవేందర్, తోట రాధిక, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థి ప్రతిభ


హర్షవర్ధన్‌ను అభినందిస్తున్న కృష్ణప్రియ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి జి.హర్షవర్ధన్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ మాటేటీ సంజీవ్‌కుమార్ తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో హర్షవర్ధన్‌ను అభినందించారు. ఈనెల 18న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 2వ జాతీయస్థాయి ఇన్విటేషన్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో జి.హర్షవర్ధన్ కట 12 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం, కుమ్మిత్ విభాగంలో బంగారు పతకాలు సాధించాడని వివరించారు. మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి యైటింక్లయిన్‌కాలనీలోని సీఈఆర్ క్లబ్ వద్ద సోమవారం తెల్లవారుజామున రోడ్డు డివైడర్‌ను కారు ఢీకొట్టింది. జూలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తన కారులో యైటింక్లయిన్‌కాలనీకి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో గోదావరిఖని, పోతన కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డుపై సీఈఆర్ క్లబ్ వద్దకు రాగానే కారు అదుపుతప్పి ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టింది. కారు రెండు పల్టీలు కొట్టింది. కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది, కారులోని హెయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గోదావరిఖని టూటౌన్ పోలీసులు చేరుకొని పరిశీలించారు.

డంపర్ మెటీరియల్ స్వాధీనం

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 బెస్ వర్క్‌షాప్ మూడో షిఫ్ట్‌లో 100 డంపర్ షెడ్ నుంచి ఈనెల 16న పంపు సెక్షన్, డెలివరీ ట్యూబ్స్ దొంగతనానికి గురయ్యాయి, గోదావరిఖని టూటౌన్ పోలీసుల సహకారంతో ఎస్ అండ్ పీసీ సిబ్బంది ఇంటలిజెంట్ గార్డ్ రవి, సెక్యూరిటీ ఆఫీసర్ యాదగిరి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ షిఫ్ట్ జమ్మీదర్ వెతకగా.. సోమవారం కేకేనగర్ గ్రామ శివారులోని ముళ్లపొదల్లో దొరికినట్లు అధికారులు తెలిపారు. వాటి విలువ దాదాపు రూ.50వేల వరకుంటుందని పేర్కొన్నారు.

అధికారులతో సమీక్ష

రామగిరి: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్‌లో గల వివిధ రికార్డులను డిజిటలైజేషన్ కోసం జీఎం కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీవైపీఎంలు గుర్రం శ్రీహరి, హరీష్, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పర్సనల్ విభాగం క్లర్క్ చిరంజీవి పాల్గొన్నారు.

గోదావరిఖని: సింగరేణి ఉద్యోగుల పర్సనల్ డేటా అత్యంత జాగ్రత్తగా డిజిటలైజేషన్ చేయాలని కార్పొరేట్ పర్సనల్ జీఎం హన్మంతరావు సూచించారు. సోమవారం ఆర్జీ-1, 2, 3 ఏరియా పర్సనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజేంద్రప్రసాద్, రవీందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయిలకు దూరంగా ఉండాలి

ఎలిగేడు: యువత డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతోపాటు చెడు వ్యసనాలు, చెడు మార్గాల వైపు పయనించకుండా మంచి మార్గంలో పయనించి ఉత్తములుగా ఎదగాలని కోరుతూ శివపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారథి కళాకారులు రాజనర్సు, పద్మ, కోండ్ర వెంకన్నగౌడ్, మల్లేశ్‌గౌడ్, రాజన్న, శ్రావణ్, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన


ధర్మారం: కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ధర్మారం: మండల కేంద్రంలో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను సోమవారం తహసీల్దార్ రజిత పరిశీలించారు. జాతర కమిటీ సభ్యులతో ఏర్పాట్ల గురించి చర్చించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సై సత్యనారాయణ, కమిటీ చైర్మన్ తిరుపతి, సభ్యులున్నారు.

వలంటీర్లను నియమించాలి

కాల్వశ్రీరాంపూర్: మీర్జంపేట, పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహించే ప్రదేశాలను సుల్తానాబాద్ సీఐ జగదీశ్ సోమవారం పరిశీలించి కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జాతరలో వలంటీర్లను నియమించి భక్తులకు అసౌకర్యాలు కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్, ఎంపీటీసీలు జనార్దన్‌రెడ్డి, నిర్మల, కమిటీ చైర్మన్ అశోక్, తాజా మాజీ సర్పంచులు సుజాత, నాగార్జున్‌రావు, నాయకులు మల్లారెడ్డి, రమేశ్, సదానందం తదితరులున్నారు.

ఆసక్తి ఉన్న వలంటీర్లు కావాలి


సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, జూలపల్లి, పొత్కపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో వలంటీర్లుగా పని చేసేందుకు ఆసక్తి ఉన్న యువత ముందుకు రావాలని సీఐ జగదీష్ కోరారు. మూడు రోజుల పాటు వలంటీర్లుగా పని చేసేవారికి టీషర్టు, భోజనం ఏర్పాటు చేస్తామని, ఆసక్తి ఉన్నవారు కుమార్ 9989076464, నవీన్ 9000887280ను సంప్రదించాలని కోరారు.

జాతర ప్రశాంతంగా జరగాలి

పెద్దపల్లిరూరల్: సమ్మక్క-సారలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవాలని ఏసీపీ గజ్జి కృష్ణ కోరారు. హన్మంతునిపేట గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సోమవారం సీఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణ్‌రావుతో కలసి పరిశీలించారు.

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపోలో మేడారం జాతరకు సుమారు 130 బస్సులను నడుపుతున్నారు. బస్సులను నడుపుతున్న డ్రైవర్లు, కాండక్టర్లకు ఈనెల 19 నుంచి వారం రోజుల పాటు రామగుండం లయన్స్ క్లబ్, మగువ లయన్స్ క్లబ్, ఉమెన్ లయన్స్ క్లబ్, శతాబ్ది లయన్స్ క్లబ్, స్వార్ణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు విజయలక్ష్మీ, కళావతి, మనిషా, లక్ష్మీవాణి, శశికళ, సునీత, పద్మ, శ్రీలత, శ్రీదేవి, ముకుందరెడ్డి, స్వామిగౌడ్, సురేందర్‌రెడ్డి, గోపాల్‌రావు తెలిపారు.

వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ


మాజీ మంత్రి ఈశ్వర్‌కు జ్ఞాపిక అందిస్తున్న గ్రామస్తులు

ధర్మారం: దొంగతుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో సోమవారం శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై పూజలు చేశారు. భక్తులు ఈశ్వర్‌ను సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ అశోక్‌రావు, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, ఎంపీటీసీ దాడి సదయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, మాజీ సర్పంచ్ సత్తయ్య, ముత్యాల చంద్రశేఖర్, పరమేశ్, అవువాల రాజేశం, తిరుపతి, లైశెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ కమిటీ చైర్మన్‌గా విజయ్

పెద్దపల్లిరూరల్: రాగినేడులోని శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా గుమ్మడి విజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ సహకారంతో నిర్మించిన ఈ ఆలయంలో వచ్చే నెల 8న మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని విజయ్ పేర్కొన్నారు. మాజీ చైర్మన్ భూమయ్య, తిరుపతి, లక్ష్మణ్, సత్యనారాయణ, తిరుపతి, శంకర్, రామలక్ష్మణ్, జగన్నాథం, సంపత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

సివిల్ రైట్స్ డేలో అందరూ పాల్గొనాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సివిల్ రైట్స్ డేను నిర్వహిస్తుందని, ఇందులో జిల్లా స్థాయి అధికారులు మొదలుకొని ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చూడాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం సమర్పించారు. ప్రతి నెల చివరి రోజున నిర్వహించే ఎస్సీ, ఎస్టీల సాధకబాధకాలు, గ్రామాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లావ్యాప్తంగా 14 మండలాల్లోని గ్రామాల్లో జరుగుతున్న సివిల్ రైట్స్ డేను స్థానిక అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత మండల స్థాయి ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న హౌస్ ఆఫీసర్ కూడా పాల్గొనకపోవడం విచారకరమన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోల్‌సిటీ: పారిశుధ్యం మెరుగుపర్చకుండా విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులు, సిబ్బందిని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సాయంత్రం పారిశుధ్య విభాగం ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్ సిబ్బందితో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, సెక్రటరీ జీ.రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్‌సుందర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనితీరు తనిఖీ

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కండేయకాలనీ, అడ్డగుంటపల్లి, కళ్యాణ్‌నగర్, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కన్నాల టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్సై స్వామి పాల్గొని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ మాట్లాడొద్దని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. టోల్‌ప్లాజా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై ప్రచారం

పెద్దపల్లిరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు పొందినవారంతా ఓటు వేసేలా చైతన్యం పెంచేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్‌లాల్, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీధర్

జూలపల్లి: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని విజయమే లక్ష్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఎస్సై శ్రీధర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీవిద్యార్థులకు పరీక్షల భయాన్ని తొలగించేందుకు అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువు మీద ధ్యాస ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.